# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 90 | వరంగల్ | బుధవారం, 17 డిసెంబర్ 2025 | పేజీలు : 02





## పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

2




# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో.. చక్కటి ఏర్పాట్లు
- అభినందించిన ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి

**పాలకుర్తి వాణి, జనగామ:** గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నేడు జరిగే గ్రామ పంచాయితీ మూడో విడత ఎన్నికల సందర్భంగా.. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఉదయం ఏడు



గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్ లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# పోలింగ్ నేపథ్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

పాలకుర్తి వాణి, పాలకుర్తి: పాలకుర్తి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలోని ప్రజలందరూ భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు తెలిపారు. బమ్మెర, గూడూరు తిరుమలగిరి, అయ్యంగారిపల్లి, వావిలాల, పాలకుర్తి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాలను తొలగించి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజలలో భరోసాను కల్పించడం కోసం ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామనీ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. ఏసీపి బీమ్ శర్మ, సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్ ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## అమ్మబాయి ఆలయంలో
# చాలీసా పారాయణం

**పాలకుర్తి వాణి, జనగామ : జనగామ భక్త బృందం ఆధ్వర్యంలో ఉప్పలమ్మ సహిత భక్తాంజనేయ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, చందన, పత్రపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో ప్రతి మంగళవారం రోజు ఒక్కొక్క దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించాలని సంకల్పించామని, వీలైన మహిళలు వచ్చి పారాయణంలో పాల్గొనాలని కోరారు.**

# ఎన్నికలకు సర్వం సిద్ధం

**పాలకుర్తి వాణి, కొమురవెల్లి :** మూడవ విడత పంచాయతీ ఎన్నికలు కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాల్లో నేడు ఎన్నికలు జరగనున్నాయి. మండలంలోని మొత్తం ఓటర్లుగా 15821 వున్నారు అందులో పురుషులు 7786, మందిగా మహిళలు 8035 మంది ఉన్నారు. 11గ్రామాల సర్పంచుల ఎన్నికల దిశ నిర్దేశం గురించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటుచేసి, గ్రామాల వారిగా పోలింగ్ సామాగ్రిని అందజేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించి తగు సూచనలు అందజేశారు. పోలింగ్ మెటీరియల్ తో పాటు, బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్, ఓటర్ల లిస్టు, ఇతరత్రా సామాగ్రిని ఏర్పాటను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బంది కలవకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్, మరియు కౌంటర్ సెంటర్లలో ఏజెంట్లకు మరియు పోలింగ్ సిబ్బందికి ఎవరికి కూడా అనుమతి లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, సదానందం, ఎంపీడీవో లక్ష్మప్ప, తహసీల్దార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు.. నిషేధాజ్ఞలు




**పాలకుర్తి వాణి, హనుమకొండ:** ఎన్నికల ప్రవర్తన నియమావళి 18వ తేది ఉదయం వరకు అమలు ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మూడవ విడత ఎన్నికల సందర్భంగా వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు 18 తేది ఉదయం 10 గంటల వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. ఈనెల 17న జరిగే మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధించినట్లు ఆయన పేర్కొన్నారు.



# నోట్ బుక్స్ ల పంపిణీ

**పాలకుర్తి వాణి, జనగామ:**లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం అద్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్నా మండల ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా జోన్ చైర్మెన్ భైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువు కోసం లయన్స్ క్లబ్ తరుపున మరిన్ని కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. కోశాధికారి దాసరి సుమన్, పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సి రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్ పూర్వ జోన్ చైర్మన్ కర్రే కృష్ణ, బాలకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు కె.యాదగిరి,రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థులకు
# స్టడీ మెటీరియల్ అందజేత

పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటికొండలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ విజిఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారని ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు . సంస్థకు చెందిన బంధం లింగారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా సంస్థ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి ద్వారా ఈ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనసూయ, కృపమ్మ, సోమేశ్వరి, జగదీష్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341